# GHOST STORY

అమెరికా ఎంతో శక్తివంతము, సుసంపన్నము అయిన ఆధునిక దేశమని అందరికీ తెలుసు. ఈనాడు ప్రపంచంలో ఉన్న ఒకేఒక సూపర్ పవర్ అమెరికా. ఇక్కడి ప్రజలు చాలమంది దయ్యాల ఉనికిని నమ్మరు. కాని అమెరికన్ ప్రెసిడెంట్లు నివసించే వైట్ హౌస్‌లో జరిగే సంఘటనలు ప్రజల నమ్మకానికి భిన్నంగా ఉంటున్నాయి. వైట్‌హౌస్‌లో కనీసం ఏడు భూతాలు నివసిస్తున్నట్లుగా చూసినా వారు అభిప్రాయ పడుతున్నారు.

అది 1865వ సంవత్సరము.

స్టేషన్‌లో అలంకరించబడ్డ ఒక ట్రెయిన్ ప్రయాణానికి సిద్ధంగా ఉంది. పురప్రముఖులు, ఉన్నతాధికారులు రైలు దగ్గర కిక్కిరిసి ఉన్నారు. మిలటరీ బాండ్ మోగుతున్నది. ఆ ట్రెయిన్‌లో అమెరికన్ ప్రెసిడెంటు అబ్రహాం లింకన్ శవపేటిక నుంచి ప్రజల సందర్శన కొసం ముఖ్య నగరాల గుండా పంపబోతున్నారు. 1865వ సంవత్సరంలో అబ్రహాం లింకన్, వాషింగ్టన్‌లోని ఒక థియేటర్‌లో నాటకం చూస్తుండగా 'విల్కెస్ బూత్' అనే హంతకుడి చేతిలో దుర్మరణం చెందాడు.

శవపేటిక ఉన్న ట్రెయిన్ అన్ని ముఖ్య స్టేషన్లలో ప్రజల సందర్శన కొరకు ఎనిమిది నిముషాల పాటు ఆ గేట్లు ఏర్పాట్లు వేసారు. ట్రెయిన్ బయలుదేరింది. చక్రాలు భారంగా ముందుకు కదిలాయి. విషాదంతో ప్రజలు తమ ప్రియతమ నాయకుడికి వీడ్కోలు చెప్పారు...

ట్రెయిన్ బయలుదేరిన తరువాత ఒక ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది...

దాంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు.

లింకన్ శవపేటిక ఉన్న ట్రెయిన్ వెనకనే పూర్తిగా నలుపు రంగులో ఉన్న ఒక ట్రెయిన్ బయలుదేరింది. ఈ రెండవ ట్రెయిన్ రాత్రి 9 గంటల సమయంలో అన్ని స్టేషన్ల గుండా ప్రయాణిస్తూ కనిపించింది.

ఈ ట్రెయిన్‌లో కూడ లింకన్ శవపేటిక ఉండటం చాల మంది చూశారు. శవపేటిక ఉన్న బోగీ వెనక కంపార్టుమెంటు ఎంతో భీతావహంగా కనిపించింది. ఈ కంపార్టుమెంటులో అసంఖ్యాకంగా అస్తిపంజరాలు కూర్చొని, సంగీత వాయిద్యాలు వాయిస్తున్నాయి. ఇవి వాయిస్తున్న పాటల ట్యూన్స్ విన్న ప్రజలు భయంతో గజగజ వణికిపోయారు. ఈ ఘోస్ట్ ట్రెయిన్ కూడ అన్ని స్టేషన్లలో 8 నిముషాల పాటు ఆగింది. ట్రెయిన్ ఆగినంత సేపు స్టేషన్లలోని గడియారాలు స్తంభించి పోయ్యాయి. ఈ భయంకర సంఘటన తరువాత ప్రెసిడెంటు లింకన్ భూతం వైట్‌హౌస్‌లో జరిగే ముఖ్య మైన ఫంక్షన్లో అన్నిట్లో కనిపించసాగింది. ఎంతోమంది అమెరికన్ ప్రెసిడెంట్లు, వారి కుటుంబ సభ్యులు, వివిధ దేశాధినేతలు, రాజకీయ నాయకులు లింకన్ భూతాన్ని చూశారు. అనేక సందర్భాలలో లింకన్ తమ పక్కనే నిలబడి ఉన్నట్లు గుర్తించారు చాలమంది.

అది 1889వ సంవత్సరం.

అప్పటి అమెరికన్ ప్రెసిడెంట్ పేరు బెంజిమన్ హారిసన్.

అతడొకసారి టెక్సాస్ సందర్శించాలనుకున్నాడు. తన అంగ రక్షకుడైన జాన్ కెన్నడిని టూర్‌కు కావలసిన ఏర్పాట్లు చూడమని ఆజ్ఞాపించాడు.

అదొక విశాలమైన గది.

కెన్నీ తన రివాల్వర్‌ను శుభ్రం చేసుకుంటున్నాడు.



### రవీనా టాండన్ భయం

జర్నలిస్టులు అంటే హడలిపోతోంది రవీనాటాండన్. 'తారగా వెలిగిపోవడం పెద్ద సమస్యే కాదు. జర్నలిస్టులతో వేగాల్సిన అవసరం లేకపోతే, స్టార్‌డమ్ అంత ఉత్తేజకరమైంది మరొటి లేదు' అని బాధ పడిపోయిందట!

# మహావాది హనుమంతరాయలు

తన పనిలో నిమగ్నమై అతడు గది ద్వారం వద్ద నిలబడి ఉన్న వ్యక్తిని గమనించలేదు.

అయితే కొద్ది నిముషాల్లోనే కెన్నీకి గుమ్మం దగ్గర ఎవరో నిరీక్షిస్తున్నట్లుగా అర్థమైంది. ప్రెసిడెంటు హారిసన్ తన కొరకెవరినో పంపించాడని భావించాడతడు.

"హలోవ్!" తలెత్తకుండానే గ్రీట్ చేసాడు కెన్నీ.

సమాధానం రాలేదు.

తలెత్తి చూసిన కెన్నీ భయ విహ్వలుడయ్యాడు.

అతడి చేతిలోని రివాల్వర్ కిందపడింది లింకన్ భావించాడు. 1894 సంవత్సరం నాటికి కెన్నీ తన సహనాన్ని కోల్పోయాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక ప్రార్థనా సమావేశంలో లింకన్ భూతాన్ని ప్రార్థించాడు కెన్నీ. "ప్రెసిడెంటు లింకనే! దయచేసి నన్ను క్షమించి వదిలిపెట్టండి. ప్రస్తుతం నాకు ప్రెసిడెంటు బెంజమిన్ హారిసన్ రక్షణ బాధ్యతలు అప్పగించబడ్డాయి. నా విధిని సక్రమంగా నిర్వర్తించటానికి నాకు మనశ్శాంతిని ప్రసాదించండి.

ఈ ప్రార్థన తరువాత లింకనే భూతం మరెన్నడూ కెన్నీని వేధించలేదు.

లో కూర్చొని ఉన్నాడు. నల్లకోటు ధరించి ఉన్న లింకన్, తన బూటు లేసులు ముడేసుకుంటూ కనిపించాడు.

కొద్ది క్షణాల తరువాత... అక్కడ హాహాకారాలు చెలరేగాయి.

లింకన్ భూతం వారి వంక ఒక్కసారి చూసి అదృశ్యమై పోయింది. వాళ్ళంతా రూమ్ లోంచి బయటకు గబగబ పారిపోయ్యారు. ఈ సంఘటన తరువాత రూజ్‌వెల్టుకు, లింకన్‌ను ఆ బెడ్‌రూమ్‌తో అనుబంధం ఉన్నదని అర్థం అయింది. ఒకసారి లింకన్ ఒక చిత్రపటం వెనకనుండి




నల్లకోటులో ఉన్న ఒక వ్యక్తి కెన్నీ కళ్ళ ముందరే ఒక గోడలో ప్రవేశించి అదృశ్యమయ్యాడు. అది అబ్రహాం లింకన్ భూతం అని కెన్నీ గ్రహించటానికి ఎక్కువ సమయం పట్టలేదు. 1890– 1893 మధ్యకాలంలో కెన్నీ లింకన్ భూతాన్ని 33 సార్లు చూసాడు. లింకన్ భూతం కెన్నీ పట్ల ఎంతో క్రోధంగా చూసేది. కెన్నీ అబ్రహాం లింకన్‌కు కూడ అంగరక్షకుడిగా పనిచేసాడు. అతడి నిర్లక్ష్యం మూలంగానే తనకు అకాల మరణం సంభవించిందని భూత రూపంలో ఉన్న

కాని 1940వ సంవత్సరం వరకు లింకనే, వైట్‌హౌస్‌లో తన కత్యంత ప్రీతిపాత్రమైన బెడ్‌రూమ్‌ను విడిచిపెట్టలేదు.

అది 1934వ సంవత్సరం.

సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న బెడ్‌రూమ్‌ను ఉపయోగించుకోవాలనుకున్నాడు ప్రెసిడెంటు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్టు. వైట్‌హౌస్ సూపర్‌వైజర్ 'మేరీ ఇబానే' నలుగురు సర్వెంట్స్‌తో బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించాడు. అక్కడ కనిపించిన దృశ్యానికి వారు భయంతో నిశ్చేష్టులై పోయ్యారు. ప్రెసిడెంటు లింకనే ఆ రూమ్ బయటకు వచ్చి ఒక అలమారాలో ప్రవేశించటం, రూజ్‌వెల్టు కంటబడింది. లింకన్ భూతం నెమ్మదిగా క్రమశిక్షణతో ప్రవర్తించినట్లు తన సన్నిహితులతో చెప్పాడు రూజ్‌వెల్టు. అయితే అతడి ముఖం ఎప్పుడూ విషాదంగా కనిపించేది. 1945లో ప్రెసిడెంటు రూజ్‌వెల్టు విచిత్రమైన పరిస్థితుల్లో మరణించాడు. దీనికి ముందతడు కనీసం రెండుసార్లు లింకన్ భూతాన్ని చూసాడు.

# ప్రేమలేఖలు

## గుర్తు రావడం లేదూ

ఒరేయ్ చామంతీ!

బావున్నావా? ఇప్పుడు ఆరోనెలా అనుకుంటాను. మీ వారు నిన్ను బాగా చూసుకుంటున్నారా? నాకు అనుక్షణం వానపల్లిలో వెన్నెల రాత్రి. వైజాగ్‌లో చీకటి రాత్రి గుర్తొస్తూనే ఉన్నాయి. నీ ముద్దులు అద్దితీయగా మార్చిన నా పెదవులు గత మూడేళ్ళుగా నీ ముద్దులు లేక చప్పబడి పోయాయ్. ఏదైనా ప్రేమ జంటను చూసినపుడు నా కళ్ళ ముందు నువ్వే మెదులుతున్నావు. ఏ పిల్ల జంటను చూసినా నా మనసు నీకై ఆక్రందిస్తోంది.

చామంతీ....

నా కోసం ఏమైనా చేస్తానన్నావు గుర్తుందా? మరి నా మనసును పట్టుకుపోయి, మీ వాళ్ళ మాటలకి లొంగి ఇంకెవరినో పెళ్ళిచేసుకున్నావేం? లేక 'టైమ్ కిల్లింగ్' కోసం నన్ను ప్రేమించావా? ప్రియా! మీ ఆయనతో ఉన్న ఏకాంతవేళ, నా ముద్దులు, స్పర్శలు నీకు గుర్తు రావడం లేదూ! నీ ఒళ్ళంతా ముద్దులతో ముంచెత్తిన నేను అస్సలు గుర్తుకు రావడం లేదా!

గత మూడేళ్ళ నుంచి నువ్వు గుర్తురాని క్షణం లేదు. నువ్వు లేకుండా నేనెలా బతకగలుగుతున్నానో అనుకుంటే నాకు ఆశ్చర్యం వేస్తుంది. బహుశా, జీవచ్ఛాన్ని అయి ఉంటా! మొన్నా మధ్య ఎప్పుడో మనూళ్ళో మా అమ్మని కలిసి నా గురించి అడిగావుటగా!

నీతో మాట్లాడదామని వైజాగ్‌లోనే ఫోన్ నెంబర్ సంపాదించా! హైద్రాబాద్ నుంచి ఎన్నిసార్లు ఎస్.టి.డి. చేసినా నువ్వు మాత్రం నాకు దొరకలేదు. ఇప్పుడు అక్కడ లేవుగా!

అయినా ఏం ఫర్వాలేదు. నీకు నన్ను కలవాలనుంటే 'మయూరి' ద్వారా కోడ్ బాషలో నాకు లెటర్ రాయి. మరుక్షణం రెక్కలు కట్టుకునైనా నీ ముందు, అంటే మీ ఇంటిముందు వాలతా! ఏయ్... చిలుకా నీ క్షేమం తెలుపుతావు కదూ! నన్ను ప్రియా అనీ, శ్రీవారు అని పిలిచేదానివి! ఆ పిలుపు నా చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంది. నీకు అక్కడ బాగా లేకపోతే నా దగ్గరికి వచ్చెయ్.

ఎక్స్‌క్లూసివ్‌లీ నీ
శ్రీవారు

## తప్పకుండా వస్తాగా!

బావా,

ఎన్నిసార్లో అడిగారు కదా లెటర్ వ్రాయమని! అందుకే నాకు తోచింది వ్రాస్తున్నాను.

నా కన్నుల్లో మీరు పున్నమి వెన్నెల్లా ఉన్నారని, మీ కోసం లేతాకుపై పడిన నీటి బిందువులా అసుర సంధ్యను కప్పిన మంచు తెరలా ఎదురుచూస్తున్నానని చెప్పాలని ఉంది. కాని మీరు వస్తున్నారనే వార్త వినగానే ఆనందంతో నా మనసు గెంతులు వేసింది. చిరుగాలి వీచినా మీరొస్తున్నారనే భ్రమలో చటుక్కున తల తిప్పిన నేను నిరాశతో ఆవేదనతో తలదించుకుంటున్నాను.

ఏమండి ఒక funny Idea arises from me. Just imazine that I am there... ఇపుడు చదవండి. అదే నేను అనేది నేను మీ ప్రక్కన ఉండి మీరు చదువుతుంటే ఎలా వుంది? ఏం చేయను చెప్పండి. మీ ఊహలు చిలిపిగా నా మనసు గిలిగింతలు పెడుతున్నాయండి అనుకోకుండా ఉండాలంటే నా బుర్ర



పనిచేయదు... నీకు నాకు మధ్య మెడిసిన్ అనే బాధ్యత ఉంది. అమ్మో నాయనమ్మ పిలుస్తుంది మళ్ళీ వ్రాస్తాను. వచ్చేస్తుంది... బై.

— మీ
సీత.

## కరుణించవూ

ప్రియమైన నిర్మలకు,

ప్రియా! వెన్నెల వెదజల్లే చంద్రుని అందాన్ని మరిపించే నీ రూపాన్ని నెలరోజుల వరకూ చూడలేను అని ఊహించగానే నా గుండె లయ తప్పుతుంది.

నీ వెళ్ళిన దగ్గర నుంచీ మబ్బు వెనుక సూర్యుడిలా గడుస్తుంది నా జీవితం. నీవులేక నీరు లేని మొక్కలా క్షీణిస్తుంది నా హృదయం.

నీ నుదుటిపై చిలిపిగా అల్లరిచేస్తూ ఎగిరే ముంగురులను నా వేతితో తాకినప్పుడు పువ్వుతో తేనె తాగుతున్న తేనెటీగలా స్పందించింది నా హృదయం.

ప్రశాంతమైన ప్రకృతి సౌందర్యాన్ని మరిపించే నీ నిర్మలమైన కళ్ళు విరబూసే మల్లెలను మరిపించే నీ ముసిముసినవ్వులు, రాజహంసలు కూడా ఈర్ష్యపడతాయేమో అనిపించే నీ నడక తలుచుకుంటుంటే నినుచూడకుండా ఉండలేనంటుంది ప్రియా ఈ పిచ్చి మనసు.

ప్రియా... నీవు నాతో మాట్లాడినప్పుడు ముత్యాల వర్షం, నవ్వినప్పుడు రత్నాల వర్షం గురిసినట్లు చలించేది నా మనస్సు. ఆ అనుభూతిని చవిచూచిన నేను నిన్ను చూడకుండా ఎలా ఉండగలననుకున్నావ్?

నీవిచ్చిన మన ప్రేమ గుర్తులలో నీ రూపాన్ని చూసుకుంటుంటే సముద్ర పొంగులా ఉక్కిరిబిక్కిరి అవుతుంది నా మనసు.

నా ప్రణయదేవత నా బాధ అర్థం చేసుకుంటుందనుకుంటాను.

ఈ దీనుణ్ణి కరుణించి కటాక్షిస్తుందని ఆశిస్తూ.

నీ ప్రియుడు,
— జె. రాజేశ్వరరావు.

## నా ప్రేమకథ

నేను పాఠకులకి పరిచయస్తుడినే! అయినా కొన్ని కారణాల వల్ల నేను నా పేరు మీ ముందుంచలేకపోతున్నాను. ఇక నా విషయానికొస్తే (ప్రేమ) రెండు సంవత్సరాల క్రితం మాట. ఆమె టెన్త్ చదువుతూండేది. నిజంగా చాలా అందగత్తె. ఒకే ఒక చూపులో ఆమె నన్ను నిజంగా చాలా ఆకర్షించింది.